కేసీఆర్ పాలనలో ప్రగతి పథం



బీఆర్ఎస్ నాయకులు కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్

- స్వరాష్ట్ర సాధనలో రామగుండం ప్రాంత పోరాటం చారిత్రాత్మకం
- కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ నెరవేర్చాలి
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జనవరి 1: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని, ప్రతి ఇంటికీ సంక్షేమం.. ప్రతి ముఖంలో ఆనందం నింపారని రామగుండం తాజా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కొత్త సంవత్సరం వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనోద్యమంలో రామగుండం ప్రాంత ప్రజలు సాగించిన పోరాటం చారిత్రాత్మకం అన్నారు. తొలి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే అగ్ర భాగాన నిలిపారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ శ్రేణులకు సముచిత స్థానం వస్తుందన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. ప్రజల పక్షాన ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రామగుండం నియోజక వర్గంలో మెడికల్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఇండస్ట్రియల్ పార్కు, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి భవనం సాధించామన్నారు. నియోజక వర్గంలోని పార్టీ నాయకులకు, కార్మికులకు కర్షకులకు సకల జనులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోడిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, కార్పొరేటర్ ఇంజపురి పులెందర్, దొంత శ్రీనివాస్, ధాతు శ్రీనివాస్, సాగంటి శంకర్, కృష్ణవేణి, నాయకులు గోపు ఐలయ్య, మురళీధర్‌రావు, రాంమ్మూర్తి, మొగిలి, దాసరి ఎల్లయ్య, సత్యప్రసాద్, అచ్చవేణు, మారుతి, తిరుపతి, పిల్లి రమేశ్, దొమ్మటి వాసు, దేవరాజు, ఓదెలు, జక్కుల తిరుపతి, తోకల రమేశ్, రాములు, అమరేందర్, సంధ్యారెడ్డి, సరోజన, రమాదేవి తదితరులున్నారు.

మాజీ మంత్రి ఈశ్వర్‌కు శుభాకాంక్షల వెల్లువ

మాజీ మంత్రి ఈశ్వర్‌కు పూలమొక్క అందజేస్తున్న ఎంపీపీ కరుణశ్రీ, బలరాంరెడ్డి

ధర్మారం,జనవరి1: నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ధర్మపురి నియోజక వర్గంలోని పార్టీ మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆయనకు సోమవారం కరీంనగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ధర్మారం ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి దంపతులు ఈశ్వర్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బలరాంరెడ్డి, ఎంపీపీ కరుణశ్రీ బర్త్‌డే కావడంతో వారిద్దరికీ ఈశ్వర్ శుభాకాంక్షలు ఆశీర్వదించారు.

ఏఎస్ఐ గా పదోన్నతి

ఏఎస్ఐకి స్టార్ సింబల్ పెడుతున్న ఏసీపీ

కమాన్ పూర్, జనవరి 1: కమాన్ పూర్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న భూక్యా బాలాజీ నాయక్ కు ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి లభించింది. 1992 లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరిన బాలాజీ నాయక్ మంథని, కరీంనగర్, పెగడపల్లి, కొయ్యూర్, పెద్దపల్లి, గోదావరిఖనిలో విధులు నిర్వహించారు. బాలాజీకి గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు, ఎస్ఐ బేతి రాములు స్టార్ పెట్టి అభినందించారు. సిబ్బంది రహీం, బాపన్న, తిరుపతి, జంపన్న, శ్రీనివాస్, రమేశ్, సతీశ్, శ్రీలత, అంజలి శుభాకాంక్షలు తెలియజేశారు.

రేగడిమద్దికుంటకు రాములోరి అక్షింతలు

అక్షింతలను వితరణ చేస్తున్న మహిపాల్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్, జనవరి1: మండలంలోని రేగడిమద్దికుంట, అల్లీపూర్ గ్రామాలకు సోమవారం అయోధ్య రామ మందిరం నుంచి తీసుకువచ్చిన రాములోరి అక్షింతలు తీసుకువచ్చారు. వాటిని సుద్దాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ఇంటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఇందులో గ్రామస్తులు కృష్ణమూర్తి, సదయ్య, రమేశ్, శేఖర్, కోదాటి రాజకొమురయ్య, సుధాకర్‌రెడ్డి, రాజమల్లు, వేదనాచారి ఉన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి

విజేతలకు బహుమతులు అందజేత

జూలపల్లి, జనవరి 1 : పెద్దాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద సోమవారం బీఆర్ఎస్ నేత నల్ల మనోహర్‌రెడ్డి క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యను విస్మరించకుండా వివిధ రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. బట్టు సంతోష్, శ్రావన్ తమ అక్క పెద్దెల్లి భాగ్య జ్ఞాపకార్థం క్రికెట్ క్రీడా పోటీలు ఏర్పాటు చేయడంపై అభినందించారు. కాగా పోటీల్లో ప్రథమ జట్టుకు రూ. 5 వేలు, ద్వితీయ జట్టుకు రూ. 2,500 నగదు బహుమతులు అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు పూరెల్లి గంగయ్య, ప్రధాన కార్యదర్శి మద్దెల నరేశ్, నాయకులు మామిడిపెల్లి చంద్రశేఖర్, గుండు చంద్రమౌళి, సీపెల్లి నరేశ్, మల్లారపు రాజు, మామిడిపెల్లి నరేందర్, మానుమండ్ల కృష్ణ, మానుమండ్ల నరేశ్, కల్లెపెల్లి సంపత్, కల్లెపెల్లి శంకర్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సన్మానం

కోల్‌సిటీ, జనవరి 1ః గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన యాదవ జర్నలిస్టులకు జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. గోదావరిఖని సప్తగిరి కాలనీలో సోమవారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంపుల ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ ప్రతినిధులుగా ఎన్నికైన మామిడి సత్యం, పెగడ కుమారస్వామి, ఆవుల కృష్ణ, మిక్కిలి శ్రీనివాస్, సీహెచ్ శ్రీనివాస్‌లను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశ్, జీల కొంరయ్య, సత్యనారాయణ, ఆవుల రాజేశ్, అరవింద్, బండారి రమేశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణావు

ఫర్టిలైజర్ : రామగుండం కమిషనరేట్‌లో కేక్ కట్ చేస్తున్న సీపీ రెమా రాజేశ్వరి

సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలి

ధర్మారం : క్రిస్టియన్లకు గిఫ్ట్ ప్యాక్‌లు పంపిణీ చేస్తున్న పాస్టర్ నెల్సన్

సుల్తానాబాద్, జనవరి 1 : కొత్త సంవత్సరంలో చింతలేని జీవితాన్ని గడుపాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆకాంక్షించారు. సుల్తానాబాద్‌లోని హెబ్రోన్ చర్చిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు, పాస్టర్లు పాల్గొన్నారు.

రామగుండం కమిషనరేట్‌లో..

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 1: నూతన సంవత్సరంలో పోలీసు అధికారులు, సిబ్బంది వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొత్త లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని రామగుండం పోలీసు కమిషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం అధికారులతో కలిసి న్యూ ఇయర్ కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. గడిచిన ఏడాది ఎన్నో నూతన ఒడపడికలను, అధునాతన సాంకేతికతను అందించడంతో విధి నిర్వహణకు ఎంతగానో దోహదపడిందన్నారు. ఈ ఏడాది కూడా అదే తరహాలో నిర్దేశిత లక్ష్యంతో పనిచేయ్యాలన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక్కడ మంచిర్యాల్ డీసీపీ సుధీర్ కేకన్, ఏఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ హుల్‌హాక్, ఏసీపీలు తులా శ్రీనివాసరావు, ఎడ్ల మహేశ్, తిరుపతిరెడ్డి, సదయ్య, మోహన్, మల్లారెడ్డి, నరసింహులు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, సుందర్రావు, పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ పరిధి సీఐలు, ఎస్ఐలతో పాటు కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం ఉన్నారు.

నూతనోత్సాహంతో ముందుకు సాగాలి

మంథని, జనవరి 1: కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ నూతనోత్సాహంతో ముందుకు సాగాలని పాస్టర్ వల్లూరి ప్రభాకర్ అన్నారు. మంథనిలోని సీయోను ప్రార్థన మందిరంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన వాక్యోపదేశం చేశారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం సహ పంక్తి భోజనాలు చేశారు. పాస్టర్లు పెంద్రు ప్రసన్న కుమార్, మంథని మార్క్, కలువల సామ్యూల్, అజ్మీరా దయ రాజు, గద్దల రాజేశ్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా కోశాధికారి అంకరి కుమార్, సంఘ పెద్దలు మంథని ప్రసాద్, అందె రమేశ్, చింతకుంట్ల ప్రేమ్‌కుమార్, దాసరి సందానందం, ఈర్ల సదానందం, రామగిరి కుమార్, అంకరి ప్రకాశ్, లింగయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

ధర్మారం,జనవరి1:మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనం గా జరిగాయి. ధర్మారం మండల కేంద్రంలోని మెగిడ్డో మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ దేవి జాన్ నెల్సన్ ఆధ్వర్యంలో న్యూ ఈయర్ కేక్ కట్‌క్రిస్టియన్‌లకు పంపిణీ చేశారు. ప్రభుత్వం పంపిణీ చేసిన గిఫ్ట్ ప్యాక్‌లను క్రిస్టియన్లకు అందజేశారు.

ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

యైటింక్లయిన్ కాలనీ : మాట్లాడుతున్న జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

గోదావరిఖని, జనవరి 1: సింగరేణి ఆర్జీ-1లో గడిచిన తొమ్మిది నెలల కాలంలో 94 శాతం ఉత్పత్తి సాధించినట్లు జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. గోదావరిఖనిలో సోమవారం ఆయన మాట్లాడారు. ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ముగిసిన 9 నెలల కాలానికి 3244900 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 3038313 టన్నుల బొగ్గు ఉత్పత్తి (94 శాతం) సాధించినట్లు తెలిపారు. డిసెంబర్‌లో 404500 టన్నుల లక్ష్యానికి గానూ 385467 టన్నుల 95 శాతం సాధించినట్లు తెలిపారు. గడిచిన 9 నెలల కాలంలో 54.16 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 49.66 మిలియన్ టన్నులు 92 శాతం సాధించినట్లు తెలిపారు. సింగరేణిలో డిసెంబర్‌లె బొగ్గు ఉత్పత్తి గణనీయంగా తగ్గినా ఆర్జీ-1లో 95 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. సమావేశంలో అధికారులు రామ్మోహన్, రామ్మూర్తి, చిలుక శ్రీనివాస్, సైదులు, కిరణ్‌కుమార్, చంద్రశేఖర్, ధనలక్ష్మీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-2లో 107 శాతం బొగ్గు ఉత్పత్తి

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 1 : ఆర్జీ-2 డివిజన్‌లో గత నెల 107శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ వెల్లడించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్జీ-2 ఏరియాలోని భూగర్భ గనులు, ఓసీపీ ప్రాజెక్టుల్లో సాధించిన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. డివిజన్‌లో 107 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంపై ఉద్యోగులను అభినందించారు. డివిజన్‌లో 9,01600 టన్నుల బొగ్గు ఉత్పత్తికిగాను 9,06400 టన్నులు వెలికి తీసి 107 శాతానికి చేరుకున్నట్లు తెలిపారు. ఓసీపీ-3లో 8.70 లక్షల టన్నుల లక్ష్యానికిగాను 8,18,300 టన్నుల బొగ్గును వెలికి తీసి 106 శాతం, వకీలుపల్లి గనిలో 31,600 టన్నుల బొగ్గు ఉత్పత్తికిగాను 42,100 టన్నుల బొగ్గును వెలికి తీసి 133 శాతానికి చేరుకున్నట్లు తెలిపారు. ఓబీ 67.24 లక్షల క్యూబిక్ మీటర్లకుగాను 50,19,200 క్యూబిక్ మీటర్లు తీసి 75శాతం సాధించిందన్నారు. సీహెచ్‌పీ నుంచి 8,20,400 టన్నుల బొగ్గును రైలు ద్వారా రవాణా చేసినట్లు వివరించారు. యంత్రాల ద్వారా ప్రతిరోజు 33 టన్నుల బొగ్గును తీయాలని ఉద్యోగులకు సూచించారు. బొగ్గు ఉత్పత్తి వార్షి లక్ష్య సాధనకు మరో 3 నెలల గడువు మాత్రమే ఉందన్నారు. దీనిఇ దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ఆనంతరం ఉద్యోగులందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో ఎస్‌వోటుజీఎం అబ్దుల్ సలీం, ఏజీఎం నర్సింహరావు, పీఓ మధుసూధన్, డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్, డీజీఎం(ఐఈడీ) మురళీకృష్ణ, సివిల్ డీజీఎం ధనుంజయ, డీజీఎం ఫైనాన్స్ మేనేజర్ వెంకటరాంచంద్రం, డీజీఎం(ఎ) ఎర్రన్న, ఎస్ఎస్ఓ షరీఫ్ అహ్మద్, డాక్టర్ మహిపాల్, డీవైపీఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

వార్షిక లక్ష్య సాధనలో ముందుంటాం

రామగిరి, జనవరి 1: గత నెలలో ఆర్జీ-3లో 95 శాతం, ఏపీఏలో 102 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎంలు సుధాకర్ రావు, కే వెంకటేశ్వర్లు తెలిపారు. రామగిరి అతిథి గృహంలో వారు గత నెల సాధించిన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఆర్జీ-3లో నిర్దేశించిన 5.60 లక్షల టన్నులకు గాను 5.32 లక్షల టన్నులు వెలికితీసి 95 శాతం ఉత్పత్తితోపాటు 85 శాతం ఓబీ తీసినట్లు తెలిపారు. 8.01 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు వివరించారు. ఏపీఏ జీఎం మాట్లాడుతూ నిర్దేశిత 1.50లక్షల టన్నులకు గానూ 1.53 లక్షల టన్నులతో 102 శాతం ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. 1.50లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు తెలిపారు. రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరిస్తూ వార్షిక లక్ష్య సాధనలో ముందుండాలన్నారు. సందర్భంగా కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరు ఎలీషా, ఎస్ఓటూ జీఎం రఘుపతి, ఏజీఎం శ్రీనివాసులు, అధికారులు రాధాకృష్ణ, రాజేందర్, రమేశ్, చంద్రశేఖర్, పద్మరాజు, పీఎం రవీందర్ రెడ్డి, గుర్రం శ్రీహరితోపాటు అధికారులు పాల్గొన్నారు

జీఎం కార్యాలయాల్లో న్యూ ఇయర్ వేడుకలు

గోదావరిఖని : కేక్ కట్ చేస్తున్న ఆర్జీ-1 జీఎం శ్రీనివాస్

గోదావరిఖని, జనవరి 1: నూతన సంవత్సరం 2024 పురస్కరించుకొని ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో జీఎం శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు జీఎం శుభాకాంక్షలు తెలిపారు. కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో జీఎం సేఫ్టీ సాంబయ్య, జీఎం క్వాలిటీ కేవీ రావు, రాంమోహన్, ధనలక్ష్మీ బాయి, రాంమ్మూర్తి, చిలక శ్రీనివాస్, బానోతు సైదులు, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, ఆంజనేయ ప్రసాద్, కిరణ్‌కుమార్, మదన్‌మోహన్, రాజం, ఆంజనేయులు, ప్రభాకర్,ఐ బాల సుబ్రమణ్యం, కిరణ్ రాజ్‌కుమార్, శ్రీనివాస్, అభిలాష్ ఉన్నారు.

ఆర్జీ-2లో వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 1: ఆర్జీ-2 జీఎం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యూ ఇయర్ సంబురాలు జరుపుకున్నారు. ఆనంతరం సీఎం ఉద్యోగులు, కార్మిక కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం అబ్దుల్ సలీం, ఏజీఎం నర్సింహరావు, అధికారులు ధనుంజయ్, జీ. రాజేంద్రప్రసాద్, వెంకటరామచంద్ర, మురళీకృష్ణ, షరీఫ్ మహమ్మద్, భూక్యా దేశాయి, హరినారాయణ, జే.సునీతా, ఎస్. అనిల్ కుమార్, వినయ్‌సాగర్, ప్రతాపగిరి రాజు, వేణుగోపాల్, వంశీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్జీ-3,ఏపీఏలో

రామగిరి, జనవరి 1: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ కార్యాలయాల్లో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. సోమవారం ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారి నాగేశ్వరరావు కేక్ కట్ చేసి అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు. సింగరేణి దినోత్సవంలో ఉత్తమ అధికారిగా ఎంపికైన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మహేశ్‌తోపాటు ఏఎల్‌పీలో 13 ఏళ్లుగా వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎన్, న్యూమరికల్ మోడలింగ్ టెక్నాలజీతోపాటు ఫీల్డ్ మానిటరింగ్ కన్వర్జెన్సీ డేటాను ఉపయోగించి గేట్ రోడ్డు స్పెషాలిటీ విశ్లేషణ మీద పీహెచ్‌డీ పట్టాను అందుకున్న అడిషనల్ మేనేజర్ శ్రీకాంత్‌ను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఇంజినీర్ రఘురాం, ఎస్‌వోఎం లు జనార్దన్, తిరుపతి, సేఫ్టీ అధికారి రమేశ్, వెంకటేశ్ ఉన్నారు.

ఎన్టీపీసీలో

జ్యోతినగర్, జనవరి 1: రామగుండం ఎన్టీపీసీ పరిపాలన భవనంలో సీజీఎం కేధార్ రంజన్‌పాండు న్యూ ఇయర్ కేక్ కట్ చేశారు. అనంతరం గాలిలోకి బెలూన్స్ ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు.

అధికారుల సంఘం డైరీ విడుదల

రామగుండం, ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టు అధికారుల సంఘం దైనందిన పుస్తకం డైరీని ఎన్టీపీసీ చీఫ్ జనరల్ మేనేజర్ కేధార్ రంజన్‌పాండు విడుదల చేశారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎంలు, ఎజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిద్దర్, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు, ప్రధానకార్యదర్శి సోమ్లా భూక్యా, కేవీఎల్‌వీ రాజేశ్, సత్యనారాయణ, శైలజ, శోభన్‌బాబు, ఇతర సంఘం నాయకులతోపాటు ఎన్టీపీసీ జీఎంలు, ఉన్నతాధికారులు ఉన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

సుల్తానాబాద్, జనవరి 1 : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని నాబార్డు ఏజీఎం జయప్రకాష్ అన్నారు. నాబార్డు సహకారంతో స్పందన సేవా సొసైటీ మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మగ్గం వర్క్స్ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశాన్ని సుల్తానాబాద్‌లోని శ్రీవాణి కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. గత నెల 8 నుంచి 26 వరకు సుల్తానాబాద్‌లోని మహిళలకు మగ్గం వర్క్‌లో శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, స్పందన సేవా సొసైటీ నిర్వాహకురాలు శోభారాణి, శ్రీవాణి విద్యాసంస్థల అధినేత రేకులపల్లి శశాంక్, సుష్మ పాల్గొన్నారు.

నూతన కాలనీ ప్రారంభం

గోదావరిఖని, జనవరి 1: గోదావరిఖని కార్పొరేషన్‌లో నూతన కాలనీ పురుడు పోసుకుంది. మాజీ కౌన్సిలర్ గాజుల రాజమల్లు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేళ సింగరేణి మెడికల్ కాలేజీ పక్కన రాజ్యలక్ష్మి కాలనీ ఏర్పాటైంది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో రాజమల్లు దంపతులు, స్థానికులు వేద మంత్రోచ్చరణలతో కొత్త కాలనీని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, కృష్ణవేణి, కాల్వ స్వరూప, సాగంటి శంకర్, ధాతు శ్రీనివాస్, దుబాసి లలిత, నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు తరలింపు

మంథని, జనవరి 1: మంథనితో పాటు మండలం లోని పలు చెందిన 25 మందిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స కోసం రేకుర్తికి సోమవారం తరలించారు. ప్రత్యేక బస్సులో వారిని మంథని నుంచి కరీంనగర్‌కు తరలించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ యాక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ పూదరి దత్తాగౌడ్,బుద్ధార్థి సతీష్‌కుమార్, అబ్దుల్ వాసే, మేడగోని రాజమౌళి, కొత్త శ్రీనివాస్ గుప్తా, అవినాష్, శంషీర్ పాల్గొన్నారు.

నేడు ప్రజా పాలన వార్డు సభలు

కోల్‌సిటీ, జనవరి 1: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మంగళవారం ఉదయం 25, 26, 27, 28 డివిజన్లలో, మధ్యాహ్నం 30, 31, 32 డివిజన్లలో ప్రజా పాలన సభలు నిర్వహించనున్నట్లు కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ ప్రకటనలో తెలిపారు. ఈనెల 3న 38వ డివిజన్‌లో నిర్వహించాల్సిన సభను 5వ తేదీన ఉదయం 8 గంటలకు మార్చినట్లు తెలిపారు. ఆ డివిజన్ ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

ఓపెన్ జిమ్ కార్యవర్గం

మంథని, జనవరి 1: మంథని లోని ఓపెన్ జిమ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మండల సత్యనారాయణరెడ్డి, అధ్యక్షునిగా కోటేశ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణారావు, ఆర్థిక కార్యదర్శిగా పోచమల్లయ్య, ఉపాధ్యక్షులుగా శంకర్‌లింగం, ఉషారాణి, కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా కృష్ణ, వేణు, రాజేష్ కుమార్, లక్ష్మణ్, శంకర్, మీడియా కన్వీనర్‌గా దొరగోర్ల రవీందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సావిత్రి బాయి పూలే అవార్డుకు డాక్టర్ శరణ్య

డాక్టర్ శరణ్య

రామగిరి, జనవరి 1: రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే అవార్డు మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు శరణ్య ఎంపికయ్యారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సావిత్రి బాయి పూలే అవార్డుకు మహిళా సేవా విభాగంలో ఎంపికైంది. జనవరి 3వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో డాక్టర్ శరణ్యకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. తమ గ్రామం నుంచి ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం గర్వంగా ఉందని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు పతకాలు

మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు

జూలపల్లి, జనవరి 1 : రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా సత్తా చాటింది. ఈ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ చూపి 11 పతకాలు సాధించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో డిసెంబర్ 30, 31 తేదీల్లో నిర్వహించిన 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. 5 కిలో మీటర్ల నడక పోటీల్లో బంగారు పతకం, 4 వందల మీటర్ల పోటీల్లో బంగారు పతకం, జావెలిన్ త్రోలో బంగారు పతకం, షాట్ పుట్‌లో బంగారు పతకం, హామర్ త్రోలో బంగారు పతకం, 2, 4, 15 వందల మీటర్ల పరుగు పందెంలో వెండి పతకం, పరుగు పందెంలో 3 రజత పతకాలు సొంతం చేసుకున్నారు. పెద్దపల్లి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కల్లెం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 15 మంది క్రీడాకారులు పోటీలకు హాజరై పతకాల పంట పండించి ఆదర్శంగా నిలిచారు. ఈ క్రమంలో క్రీడాకార